# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి





హరిప్రియకు హారతిపట్టి అశీర్వదిస్తున్న మహిళ, గులాబీ కండువాలు, టోపీలు ధరించి నినాదాలు చేస్తున్న ప్రజలు, ప్రచారంలో కోలాటమాడుతున్న మహిళలు

- పోడుపై హక్కు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, నవంబర్ 6: ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, మసివాగు, మిట్టపల్లి, రోంపేడు పంచాయతీల్లో ఆమె ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అద్భుతంగా పరిపాలిస్తున్నారని, అన్ని రంగాల్లో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. మహిళలు, యువత, వృద్ధులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ జనరంజకంగా పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనేక గ్రామ పంచాయతీల్లో కోట్ల రూపాయలను మంజూరు చేయించి రోడ్డు సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రతీ ఇంట్లో బీఆర్‌ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారు ఉన్నారన్నారు. రంగులు మార్చే ఊసరవెల్లి లాంటి వారి మాటలు నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా కార్యకర్తలు ఘనస్వాగతం పలుకుతూ తనను ఆడబిడ్డలా ఆదరించడం మరిచిపోలేనన్నారు. మీ ఆశీర్వాదాలు తనపై ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, జడ్పీటీసీ ఉమాదేవి, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ, రైతు బంధు నాయకులు కమల, సర్పంచులు మంకిడి కృష్ణ, నందు, అంబాలి, ఎంపీటీసీలు బోడా సునీత, ధనసరి శాంతమ్మ, హనుమ, చింటు, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, లష్కర్, మల్సూర్, దేవులా, తాండ్ర నాగరాజు, సదానందం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### బిడ్డా.. మళ్లీ నువ్వే ఎమ్మెల్యేవి

**హరిప్రియను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు**



ఇల్లెందు రూరల్, నవంబర్ 6: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సోమవారం ప్రచారం చేపట్టారు. ప్రచారంలో వృద్ధులను, ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. అవ్వా నీ ఓటు ఎవరికి వేస్తావు అని ఆమె అడుగగా ఇంకెవరికి బిడ్డా నీకే వేస్తా.. నీవే మా ఎమ్మెల్యేవి అంటూ అశీర్వదించారు. నీవు వస్తేనే మాకు భరోసా ఉంటుందని పేర్కొంటున్నారు.

### కోలాటమాడిన కార్యకర్తలు

ఇల్లెందు రూరల్, నవంబర్ 6: బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ నిర్వహించిన ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కోలాటమాడారు. ఎండను సైతం లెక్క చేయకుండా దారి పొడవునా నృత్యాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. సోమవారం ఆరు పంచాయతీల్లో జరిగిన ప్రచారంలో గ్రామ పంచాయతీల నుంచే కాకుండా ఇల్లెందు నుంచి కార్యకర్తలు ద్విచక్రవాహనాల్లో వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి ఆమె కోలాటమాడుతూ పాటలు పాడారు.

### పోడుపై హక్కు కల్పించిన ఘనత కేసీఆర్‌దే

ఇల్లెందు రూరల్, నవంబర్ 6: ఎన్నో ఏళ్లుగా పోడు కొట్టుకుని జీవిస్తున్న పోడు రైతులకు పోడుపై శాశ్వత హక్కు కల్పించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది, కేసీఆర్‌దేనని హరిప్రియ అన్నారు. సోమవారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీశాఖాధికారులతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రతీ రోజు నానా యాతనలు పడుతున్న పోడు రైతుల పరిస్థితిని గమనించిన సీఎం కేసీఆర్ వారికి పోడు పై హక్కు కల్పించే విధంగా పట్టాలు అందజేశారన్నారు. జిల్లాలోనే అత్యధికంగా పోడు పట్టాలు అందుకున్న నియోజవకర్గంగా ఇల్లెందు పేరుకెక్కిందన్నారు. మారుమూల ఉన్న గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో నడిపించే విధంగా నిధులు మంజూరు చేయించి తీసుకువచ్చానన్నారు.

### మంచినీరు, భోజన ఏర్పాటు

ఇల్లెందు రూరల్, నవంబర్ 6: మండలంలోని ఆరు పంచాయతీల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రజానీకానికి భోజన సదుపాయం, నీటి సదుపాయాన్ని హరిప్రియ ఏర్పాటు చేశారు. ప్రచారం చేస్తున్న కార్యకర్తల వెనుక ట్రాలీలో చల్లటి మంచినీటిని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ప్రచారం చేశారు. హరిప్రియ ప్రజలను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారన్న దానికి నిదర్శమని బీఆర్‌ఎస్ శ్రేణులు పేర్కొంటున్నారు.

### ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు..

టేకులపల్లి, నవంబర్ 6: పేదలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కోక్యాతండా, తావుర్యతండా, కొత్తతండా(పీ), పాతతం డా, రాంపురం, హరిజనవాడ, మాలపల్లి గ్రామా ల్లో ప్రచారంలో నిర్వహించారు. ఆమెకు గ్రామాల్లో స్వాగతం పలికి మహిళలు నుదుట బొట్టుపెట్టి, హారతిపట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ గిరిజనుల పోడు భూములకు పట్టాలు, తండాలను, గూడేలను పంచాయతీలుగా మార్చారన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెట్టి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ధారవత్ బాలాజీ, జాలది అప్పారావు, లక్కినేని శ్యామ్‌బాబు, కంభంపాటి చంద్రశేర్‌రావు, దళపతి శ్రీనివాస రాజు, ఇస్లావత్ బాలునాయక్, భూక్యా ఇందిర, బర్మవత్ శివకృష్ణ, బానోత్ రవికుమార్, భూక్యా బాలకృష్ణ, జాటోత్ నరేశ్, భూక్యా రమేశ్, భూక్యా పాపానాయక్, రేణుక, ఆంతోటి రాజేశ్, కాలే అభినయ్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.






టేకులపల్లి: ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న హరిప్రియ, పాల్గొన్న ప్రజలు, ఇల్లెందు రూరల్: ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టిన నాయకులు, మంచినీరు తాగుతున్న మహిళలు

## బీఆర్‌ఎస్ నాయకుడి దాతృత్వం

**నిరుపేద కుటుంబానికి రూ.4 లక్షలతో ఇంటి నిర్మాణం**



నూతన గృహం ముందు ఉన్న కళావతి

టేకులపల్లి, నవంబర్ 6: నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి దాతృత్వాన్ని చాటాడు ఓ బీఆర్‌ఎస్ నాయకుడు. ఆ నిరుపేదల కృతజ్ఞతలతోపాటు మండల ప్రజల ప్రశంసలనూ అందుకున్నాడు. అతడే.. రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్‌బాబు. టేకులపల్లి మండలం ప్రెగళ్లపాడు గ్రామ పంచాయతీ పడమటిగుంపు గ్రామానికి చెందిన మూతి వెంకన్న, కళావతి దంపతులు నిరుపేదలు. వారు నివాసం ఉండేందుకు సరైన ఇల్లు లేదు. అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారి పరిస్థితిని గమనించిన.. లక్కినేని శ్యాంబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి రూ.4 లక్షలను జమ చేశాడు. ఆ మొత్తంతో కళావతి దంపతులకు రెండు గదుల ఇంటిని నిర్మించి ఇచ్చాడు. దీంతో ఆ దంపతులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. విషయం తెలుసుకున్న మండల ప్రజలు కూడా శ్యామ్‌బాబు దాతృత్వాన్ని ప్రశంసించారు.

## మద్యం నిల్వ ఉంచితే కఠిన చర్యలు



తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ రామ్‌ప్రసాద్, సిబ్బంది

ఇల్లెందు రూరల్, నవంబర్ 6: ఎన్నికల నిబంధనలు ఉన్న దృష్ట్యా ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఇల్లెందు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ హెచ్చరించారు. సోమవారం ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లోని కల్యాణ మండపాలు, రైస్‌మిల్లులు, రూఫ్ టైల్స్ ఫ్యాక్టరీ, పౌల్ట్రీ ఫామ్, ఫామ్ హౌసెస్, గిడ్డంగులలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎస్సైలు పీ రమాదేవి, కే గోవర్ధన్, కానిస్టేబుళ్ళు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లెందులో రెండు నామినేషన్లు దాఖలు

టేకులపల్లి, నవంబర్ 6: ఇల్లెందు నియోజకవర్గం శాసన సభ ఎన్నికకు సోమవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్వో కాశయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చీమల వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసి పార్టీ నుంచి మోకాళ్ల కృష్ణ నామినేషన్ పత్రాలను ఆర్వో కాశయ్యకు అందజేశారు.

## గుగులోత్ ధర్మకు మున్సిపల్ చైర్మన్ నివాళి



ధర్మ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఇల్లెందు, నవంబర్ 6: అనారోగ్యంతో సోమవారం మృతిచెందిన ఇరువురి మృతదేహాలను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు నివాళి అర్పించారు. నివాళులర్పించారు. పట్టణంలోని మేడా టెంట్ హౌస్ యజమాని మేడ రామారావు, సుజాతనగర్ మండలంలోని మంగపేటకు చెందిన సీపీఎం నాయకుడు గుగులోత్ ధర్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వారి స్వగృహాలకు వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు పాబోలు స్వాతి, అంకెపాక నవీన్, మాజీ కౌన్సిలర్ వాసు, నాయకులు బబ్లూ ఉన్నారు.

## అమరవీరుల ఆశయాలను సాధిద్దాం



అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

టేకులపల్లి, నవంబర్ 6: అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథ) మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి అన్నారు. సోమవారం టేకులపల్లిలోని కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ప్రజాపంథ కార్యదర్శి వీరబ్రహ్మాచారి నివాళి అర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ఎంతోమంది తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులయ్యారన్నారు. కార్యక్రమంలో నాయకులు జర్పుల సుందర్, భూక్యా పంతులు, బానోత్ లింగ, నాగన్న, బాదావత్ మోతిలాల్,పాల్త్య సీతారాములు పాల్గొన్నారు.

## నేటి నుంచి రామానుజాచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

టేకులపల్లి, నవంబర్ 6: స్థానిక కోదండ రామాలయంలో రామానుజచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మహోత్సవాలకు సంబంధించి ప్రచార కరపత్రాలను ఏపీలోని నంద్యాల జిల్లా ఎస్పీ కుడితి కల్యాణి రఘువీరరెడ్డి, స్థానిక సర్పంచులు బోడ నిరోష, బోడ సరిత సోమవారం ఆవిష్కరించారు. మంగళ, బుధ, గురువారాల్లో మహోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బోడ మంగీలాల్‌నాయక్, గుడిపూడి సత్యనారాయణ, ఇస్లావత్ మంగ్యానాయక్, నరేశ్, శంకర్ పాల్గొన్నారు.